01ATP31F_01ATP31F.qxd 31-05-2024 PM 11:06 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 01 జూన్ 2024 | పేజీలు : 04

# సరిపెట్టు కోవాల్సిందేనా..!

- ❖ ఏం చేయాలో దిక్కుతోచక అయోమయంలో అన్నదాతలు
- ❖ రైతులకు అరకొరగా సబ్సిడి విత్తన కాయలు పంపిణీ
- ❖ జిల్లాకు కేటాయింపు.. 97,886 క్వింటాళ్లు
- ❖ సరఫరా చేసింది మాత్రం 35వేల క్వింటాళ్లు
- ❖ 90 శాతం మంది రైతులు వేరుశనగ కోసం రిజిష్ట్రేషన్
- ❖ చాలీ చాలని విత్తనాల పంపిణీ
- ❖ ఖరీఫ్ సాగుకు సిద్ధమైన అన్నదాతలు
- ❖ వానదేవుడు కరుణించినా అధికారులు కనికరించలేదు


ప్రాసెసింగ్ యూనిట్లను పరిశీలిస్తున్న ఏపి సీడ్స్ ఎండి (ఫైల్)

**కదిరి, మే 31 ప్రభాతవార్త**

ఒకప్పుడు వ్యవసాయం పండగలా.. ఉండేది. రానురాను అన్నదాతల అవస్థలు చెప్పుకుంటే తీరేవికాదు. ప్రతియేడు వ్యవసాయ జూదంలో ఓడిపోతున్న అన్నదాతలు ఉన్న వ్యవసాయ భూమిని వదల్లేక, ఇతర ప్రాంతాలకు వలసబాట పట్టాల్సిన దుస్థితి కరువు జిల్లా అయిన సత్యసాయి జిల్లాలో నెలకొంది. ఒకవైపు బిడ్డల చదువులు, మరోవైపు కుటుంబ పోషణ భారమై, నమ్ముకున్న వ్యవసాయ భూములను అమ్ముకున్న ఘటనలు కూడా జిల్లాలో ఎన్నో చోటు చేసుకున్నాయి. వానదేవుడు ఈ ఏడాది సకాలంలో కరుణించినప్పటికీ వ్యవసాయ శాఖ అధికారుల నిర్లక్ష్యమో.. ఏపి సీడ్స్ నిర్వహకుల నిర్లక్ష్యమోగానీ రైతులు మాత్రం శాపంగా మారింది. అన్నదాతలు వేలకువేలు ఖర్చు చేసి వ్యవసాయానికి అన్ని రకాల ఏర్పాట్లు చేసుకున్నారు. వలసబాట పట్టిన అన్నదాతలు సైతం సకాలంలో వానదేవుడు కరునించడంతో వలసబాటలు పట్టిన అన్నదాతలు సైతం స్వగ్రామాలకు చేరుకుని ఖరీఫ్‌కు సిద్ధమయ్యారు. కాడెద్దులు కరువ్వడంతో ట్రాక్టర్ ద్వారా వేలకు వేలు ఖర్చు చేసి భూములు దుక్కిదున్ని వేరుశనగ పంట సాగుకు సిద్ధం చేశారు. అయితే ప్రభుత్వం సబ్సిడితో అందజేయాల్సిన వేరుశనగ విత్తన కాయలు అరకొరగా సరఫరా కావడంతో అన్నదాతలు అయోమయంలో పడ్డారు. శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా 97,886 క్వింటాళ్ల అవసరం కాగా, ప్రస్తుతానికి 35 వేల క్వింటాళ్ల మాత్రమే జిల్లాకు చేరినట్లు అధికార వర్గాల ద్వారా తెలుస్తోంది. దాదాపు 70 శాతం మంది రైతులకు సబ్సిడి వేరువనగ కాయలు పంపిణీ చేయాల్సి ఉంది. ఇదిలా ఉండగా ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 416 రైతు భరోసా కేంద్రాలలో 90 శాతం మంది రైతులు విత్తన కాయల కోసం రిజిష్ట్రేషన్లు నమోదు చేసుకున్నారు. అప్పులు చేసి వేరుశనక్కాయల కొనుగోలుకు కార్యాలయం వద్దకు వస్తే అధికారులు సబ్సిడి కాయలు ఇంకా రావాల్సి ఉందని తెలపడంతో ఏం చేయాలో దిక్కుతోచక కార్యాలయం వద్ద నుంచి రైతులు వెను తిరగాల్సిన దుస్థితి నెలకొంది. అందిన సమాచారం మేరకు ఏపి సీడ్స్ నిర్వహకులకు ప్రభుత్వం నుంచి బకాయిలు విడుదల చేయకపోవడంతోనే పూర్తి స్థాయిలో విత్తన కాయలను సరఫరా చేయకపోతున్నారన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. కరోనా సమయం నుంచి పూర్తి స్థాయిలో ఏపి సీడ్స్ వారికి బిల్లులు రాకపోవడంతో వారు చేతులెత్తేసినట్లు వినిపిస్తోంది. బకాయిల కోసం ఎన్నికల కౌంటింగ్ అనంతరం ఏపి సీడ్స్ (ప్రాసెసింగ్ యూనిట్లవారు) నిర్వహకులు ధర్నాకు దిగుతున్నట్లు సమాచారం.

### ఈ ఏడాది కూడా రైతులు నష్టపోవాల్సిందేనా..?

సకాలంలో వర్షాలు లేక వ్యవసాయంలో నష్టపోతున్న అన్నదాతలకు ఈ ఏడాది సరైన సమయంలో వానదేవుడు కరుణించడం, పంట సాగుకు రైతన్నలు పూర్తి స్థాయిలో సందిగ్ధమయ్యారు. ఎకరాకు దాదాపు 20వేల రూపాయలు ఖర్చులు పెట్టి వ్యవసాయ పనులను పూర్తి చేసుకున్నారు. ప్రభుత్వం మాత్రం గొప్పలు చెప్పుకుంటూ సబ్సిడితో రైతన్నలందరికీ వేరుశనక్కాయలు పంపిణీ చేస్తామని మాటల్లో చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో అందుకు భిన్నంగా ఉందన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా గతంలో ఏనాడూ లేని విధంగా వేరుశనగ విత్తనం కోసం ఆర్‌బికె కేంద్రాలలో రిజిస్ట్రేషన్


విత్తన కాయల పంపిణీ చేస్తున్న వ్యయసాయ అధికారులు (ఫైల్)

చేయించుకున్నారు. డబ్బులు తీసుకుని కార్యాలయం వద్దకు వెళ్తే విత్తన కాయలు అయిపోయాయని ఇంకా రావాల్సి ఉందని, వచ్చిన వెంటనే పంపిణీ చేస్తామని వ్యవసాయ శాఖ సిబ్బంది తెలపడంతో అన్నదాతలు నిరుస్తాహంతో వెనుతిరుగుతున్నారు. సకాలంలో పంట సాగు చేస్తే మంచి దిగుబడి వస్తుందని ఆశించిన అన్నదాతలు భంగ పడుతున్నారు. వ్యవసాయ అధికారులు మాత్రం నెల వరకు సాగుకు సమయం ఉందని ఆ లోపే రైతన్నలకు సబ్సిడి కాయలు అందజేసి ఆదుకునే విధంగా చొరవ తీసుకుంటామని తెలుపుతున్నారు. ఈ ఏడాది కూడా రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని, ప్రభుత్వం స్పందించి రిజిస్ట్రేషన్ నమోదు చేసుకున్న ప్రతి రైతుకు సబ్సిడి వేరుశనక్కాయలను అందజేయాలని రైతు సంఘాలతోపాటు ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. పంపిణీ చేయని పక్షంలో రోడ్లపైకి వచ్చి ధర్నా కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.

### రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రతి రైతుకి విత్తన కాయలు అందజేస్తాం.. : జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుబ్బారావు

ప్రభుత్వం సబ్సిడితో పంపిణీ చేస్తున్న విత్తన వేరుశనక్కాయల కసం రైతు భరోసా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రతిరైతుకు విత్తన కాయలు పంపిణీ చేస్తామని జిల్లా వ్యవసాయ అధికారి సుబ్బారావు ప్రభాతవార్తకు తెలిపారు. అరకొర విత్తనంపై ప్రభాతవార్త జిల్లా అధికారిని సంప్రదించగా సత్యసాయి జిల్లా వ్యాప్తంగా 97,886 క్వింటాళ్లకు నివేదికలు పంపామని ప్పటి వరకు జిల్లాకు 35వేల క్వింటాళ్ల చేరాయన్నారు. మొదటి విడత పూర్తి అయిందని, రెండు, మూడు విడతల్లో పూర్తి స్థాయిలో రైతులకు విత్తన కాయలు సరఫరా చేస్తామని ఆయన వివరణ ఇచ్చారు.

# ఓట్ల లెక్కింపు..పకడ్బందీ ముగింపు..!

: అందరి దృష్టి లెక్కింపు పైనే..
: కాశేపల్లితో ఆరంభం..శ్రీనివాసపురంతో అంతం.
: పందెం రాయుళ్లు, కార్యకర్తల్లో ఎడతెగని ఉత్కంఠ
: లెక్కింపు వేళ పటిష్ఠ భద్రత


ఎమ్మెల్యే అభ్యర్థులతో ఆర్వో ప్రత్యేక సమావేశం

**తాడిపత్రి, మే 31, ప్రభాతవార్త**

సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ తుది దశకు చేరుకుంది. మంగళవారం జరగనున్న ఓట్ల లెక్కింపులో అభ్యర్థుల భవితవ్యం తేలనుంది. ఈ నెల 4న ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు, 8.30 గంటలకు ఈవీఎంల ఓట్ల లెక్కింపు ప్రారంభమై 30 నిమిషాలకు ఒక రౌండ్ వంతున తాడిపత్రి శాసనసభ స్థానం ఫలితం 20 రౌండ్లలో తేలిపోనుంది. ఉదయంపోస్టల్ బ్యాలెట్ ఓట్లకు సంబంధించి ఓటేసిన ఉద్యోగి సంతకం, గెజిటెడ్ ఆఫీసర్ సంతకం తప్పనిసరిగా ఉండాలనేది నిబంధన. అనంతపురంలోని జేఎన్టీయూ కళాశాలలో నిర్వహించే ఈ ఓట్ల లెక్కింపు పైనే అందరి దృష్టి పడింది. పోస్టల్ బ్యాలెట్, సర్వీసు ఓటర్ల దగ్గర నుంచి ఈవీఎం, వీవీప్యాట్‌ల లెక్కింపు వరకు ఎంత అప్రమత్తంగా ఉండాలనే అంశాలపై రాజకీయ పార్టీలు తమ ఏజెంట్లకు ఇప్పటికే పలు సూచనలు చేశారు. ఈ క్రమంలో వారంతా బూత్‌ల వారీగా ఫారం-17సి



ధృవీకరించుకొని అన్ని అంశాలను పరిశీలించుకోవడానికి సిద్ధమవుతున్నారు.

### నియోజకవర్గ ఫలితం 3 గంటలకే రావచ్చు..!

తాడిపత్రి నియోజక్వర్గంలో 2,48,880 మంది ఓటర్లుంటే 2,06,701 మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ శాతం 83.05గా ఉన్న తాడిపత్రి నియోజకవర్గంలోని పెద్దవడుగూరు, యాడికి, పెద్దపప్పూరు, తాడిపత్రి మండలాలతో పాటు తాడిపత్రి పట్టణ పరిధిలో 272 పోలింగ్ బూత్‌లు ఉన్నాయి.


తాడిపత్రి ప్రాంతంలో ప్రత్యేక బలగాల మొహరింపు

జేఎన్‌టీయూ గ్రౌండ్‌ఫ్లోర్‌లోని ప్రధాన భవన సౌత్‌వింగ్‌లోని 13వ గదిలో ఏర్పాటు చేసిన లెక్కింపు కేంద్రంలో 14 టేబుళ్ల సిద్ధం చేస్తున్నారు. ఈ 14 టేబుళ్లపై 20 రౌండ్లలో 272 పోలింగ్ బూత్‌ల్లోని 2,06,701 ఓట్లను లెక్కించనున్నారు. 1వ బూత్(కాశేపల్లి) నుంచి 46వ బూత్(మొలకతాళ్ల)(3వ రౌండ్) వరకు పెద్దవడుగూరు మండలం ఓట్లు, 47వ బూత్(కేశరాయునిపేట) నుంచి 101వ బూత్ (ఎన్.చిక్కేపల్లి, 8వ రౌండ్) వరకు యాడికి మండలం ఓట్లు లెక్కిస్తారు. 102వ బూత్(చీమలవాగుపల్లి) నుంచి 139వ బూత్(జె.కొత్తపల్లి, 10వ రౌండ్) వరకు పెద్దపప్పూరు మండలం ఓట్లు, 140వ బూత్(బ్రాహ్మణపల్లి) నుంచి 196బూత్(బొందలదిన్నె,14వ రౌండ్)వరకు తాడిపత్రి మండలం ఓట్లు లెక్కిస్తారు. 197వ బూత్(సుంకులమ్మపాలెం,1వ వార్డు, మున్సిపల్ ప్రాథమికోన్నత పాఠశాల) నుంచి 272వ బూత్(శ్రీనివాసపురం, ట్రిబుల్ ఎస్ ఎంఆర్ మున్సిపల్ హైస్కూల్, 20వ రౌండ్) వరకు తాడిపత్రి పట్టణ ఓట్లు లెక్కిస్తారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో మధ్యాహ్నం 3గంటల సమయానికే ఫలితం వెలువడింది. రౌండ్‌ల వారీగా కంట్రోల్ యూనిట్‌లలో ఫారం-17సి పరిశీలన, ఇతర అంశాలకు సంబంధించి నిశిత పరిశీలనలో భాగంగా

అరగంటకు పైగా సమయం పడితే ఫలితం రావడానికి ఆలస్యమయ్యే అవకాశం ఉంది. అదే సజావుగా సాగితే జూన్ 4వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకే ఫలితం రావచ్చు.

### బెదురులేని బెట్టింగ్ రాయుళ్లు

ఓటర్లు, కార్యకర్తల దృష్టంతా ఎగ్జాట్‌పోల్ మీద ఉంటే బెట్టింగ్ రాయుళ్ల దృష్టంతా ఎగ్జిట్ పోల్స్ మీద ఒకలా, ఎగ్జాట్‌పోల్స్ మీద మరోలా ఉంది. ఎన్నికల్లో పోలింగ్ తీరు, సర్వేల ఫలితాలపై ఆధారపడి లక్షల్లో బెట్టింగ్‌లు సాగుతున్నాయి. తెదేపా వర్గం రూ. ఒక లక్షకు రూ.1.70 లక్షలని, రూ. 1.5 లక్షలని, రూ. 1.20 లక్షలంటూ బెట్టింగ్ రాయుళ్లకు సవాలు విసురుతున్నారు. క్రియాశీలక కార్యకర్తలు, గ్రామ, మండల స్థాయి నాయకులతో పాటు పందెం రాయుళ్లు కూడా వారి స్థాయిని బట్టి రూ. 1 లక్ష నుంచి ఒక రూ. కోటి వరకు పందేలు సాగుతున్నాయి. అభ్యర్థులు, క్యాకర్తలు, జనాల్లో ఎవరి ముఖం చూసినా ఉత్కంఠే కనిపిస్తోంది. జూన్ 4 ఎప్పుడొస్తుందా, ఫలితం ఎప్పుడు తేలుతుంగా అని ఆతృతగా ఎదురు చూస్తున్నారు. ఇందులో అభ్యర్థులది ఒకరకమైన ఒత్తిడైతే, వారినే నమ్ముకున్న కార్యకర్తలది మరో రకమైన టెన్షన్, అభ్యర్థులపై ఆధారపడిన వ్యాపారస్తులకు, పరిశ్రమల యజమానులకు మరింత టెన్షన్ కలిగిస్తోంది. జూన్1న వెలువడనున్న ఎగ్జిట్ పోల్ తర్వాత బెట్టింగ్‌లు మరింత పుంజుకోనున్నాయి.

### పటిష్ఠ బందోబస్తు..!

పోలింగ్ అనంతర అల్లర్లతో ఎస్పీలతో మొదలు హెడ్ కానిస్టేబుళ్ల వరకు ఏడు మందిపై వేటు పడటం, 728 మంది నిందితులుగా మారడంతో లెక్కింపుపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. పటిష్ఠ బందోబస్తుతో అల్లర్లకు ముక్కుతాడు వేయాలని పెద్ద ఎత్తున ఆంక్షలు విధించారు. గ్రామస్థాయిలో చురుగ్గా పనిచేసే రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలను బైండోవర్ చేయడం, బాణాసంచా, పెట్రోల్ విక్రయాల్లో నిబంధనలను కఠినతరం చేయడం, 144 సెక్షన్ అమలు, 30 పోలీసు యాక్ట్ అమలు వంటి చర్యలతో మరోసారి శాంతి భద్రతలు అదుపు తప్పకుండా ముందస్తు చర్యలు తీసుకుంటూ పోలీసు ఉన్నతాధికారులు కఠినంగా వ్యవహరిస్తున్నారు.

# ఐదేళ్లలో పోలీసులు ఎవరి కనుసన్నల్లో పనిచేశారు..

- ఎన్నికలు ప్రశాంతంగా జరగడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారా..
- ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి, అతని అనుచరగణంపై మాజీ మంత్రి పరిటాల సునీత ధ్వజం


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

**రామగిరి, మే 31 ప్రభాతవార్త**

ఐదేళ్లపాటు పోలీసులను, వ్యవస్థలను అడ్డం పెట్టుకుని ఇష్టారాజ్యంగా వ్యవహరించిన ఎమ్మెల్యే ప్రకాస్‌రెడ్డి, ఇప్పుడు పోలీసులు, ఎన్నికల కమిషన్ నిక్కచ్చిగా, నిజాయితీగా పని చేయడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారని, వెంకటాపురంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. మా కనుసన్నల్లో పోలీసులు బైండోవర్లు చేస్తున్నారని చెప్పడం అతను అతని అనుచరుల దిగజారుడుతనానికి నిదర్శనంగా ఉందన్నారు. ఎన్నికల కమిషన్, పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించారు. కాబట్టే రాప్తాడులోప్రశాంతంగా ఎన్నికలు జరిగాయన్నారు. నియోజకవర్గంలో ఎన్నో సమస్యాత్మక గ్రామాలు ఉన్నప్పటికీ పోలీసులు ముందు జాగ్రత్తలతో చిన్న గొడవ కూడా లేకుండా చేస్తున్నారన్నారు.

ప్రస్తుతం ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో జిల్లాలో ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కొంత మందిని బైండోవర్లు చేస్తున్నారన్నారు. ఎన్నికల తర్వాత కొన్ని ప్రాంతాల్లో జరిగిన సంఘటనలు దృష్టిలో ఉంచుకుని, అధజకారులు ఈ చర్యలు తీసుకోవడం సహజమన్నారు.

కేవలం వైసీపీ వారిని మాత్రమే బైండోవర్ చేస్తున్నారని చెప్పడం ఎంత మాత్రం సరికాదని, ఇందులో టిడిపికి చెందిన వారు కూడా ఉన్నారన్నారు. తోపుదుర్తిలో ఎన్నికల ముందు మీరు చేసిన దౌర్జన్యాలు, దాడులను దృష్టిలో ఉంచుకునే పోలీసులు ముందు జాగ్రత్తలు తీసుకున్నారని, అదే మద్దెల చెరువు లాంటి సమస్యాత్మకగ్రామంలో కేవలం ఒక్క మహిళ పోలీస్ మాత్రమే ఉన్నారన్నది మర్చిపోవద్దన్నారు.

### ఎవరు ఫ్యాక్షనిస్టులు.. ఎవరు కనిపించకుండా పోయారు.. :

2019 ఎన్నికల తర్వాత నువ్వు ఎమ్మెల్యేగా గెలిచి ఏ మేరకు ప్రజలకు అందుబాటులో ఉన్నావో ఒక్కసారి వెనక్కు తిరిగి చూసుకోవాలని, మాజీ మంత్రి పరిటాల సునీత, ప్రకాష్‌రెడ్డికి చురకలంటించారు. నాటి నుంచి నేటి వరకు నేను నియోజకవర్గ ప్రజలతో ఉన్నానన్నారు.

నా సోషియల్ మీడియా అకౌంట్‌లో వెనక్కు వెళ్లి చూస్తే.. నేను ప్రజలకు అందుబాటులో ఉన్నానో లేదో తెలుస్తుందన్నారు. కరోనా సమయంలో నువ్వు, నీ సోదరులు ఎక్కడ దాక్కున్నారని నిలదీశారు. నువ్వు ఎమ్మెల్యేగా గెలిచినా తర్వాత ప్రజల్ని కాదు కదా..

కనీసం నిన్ను గెలిపించిన నాయకులు కూడా క లిసే పరిస్థితి లేకుండా చేశావని, అందుకే నీ ఓటమిని వారు డిసైడ్ చేశారన్నారు. ఈ సమావేశంలో రాగిరి మండల తేదేపా కన్వీనర్ కురుబ సుధాకర్, మాదాపురం శంకర్ పాల్గొన్నారు.

# వైభవంగా ముగిసిన లక్ష్మినరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

-పెన్నహోబిళం నుండి ఆమిద్యాల చేరిన ఉత్సవమూర్తులు

**ఉరవకొండ, మే 31 ప్రభాతవార్త**

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో మే 20వ తేది వైశాఖ శుద్ధ ద్వాదశి నుండి ప్రారంభమైన లక్ష్మినరసింహస్వామి బ్రహ్మోత్సవాలు అష్టమి శుక్రవారంతో వైభవంగా ముగిసాయి. 12 రోజులపాటు కొనసాగిన ఉత్సవాల్లో భాగంగా చివరిరోజు శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీవారి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా పూజలు నిర్వహించిన అనంతరం సాంప్రదాయం ప్రకారం మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ పెన్నహోబిళం నుండి ఊరేగింపుగా ఆమిద్యాల గ్రామంలోని పెన్నోబళేసుని ఆలయానికి చేర్చి అభిషేకాలు నిర్వహించారు. ఉత్సవాల ముగింపు సందర్భంగా ప్రధాన ఆలయంలో లక్ష్మినరసింహస్వామి మూలవిరాట్‌కు కొండ కింద ఉద్భవలక్ష్మి అమ్మవార్లకు విశిష్ట పూజలు నిర్వహించారు. ఉత్సవాల చివరిరోజు కావడంతో వివిధ ప్రాంతాల నుండి పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ కె.విజయ్‌కుమార్, అర్చకులు ద్వారకనాధాచార్యులు, బాలాజీచార్, గుండుస్వామి, సత్యనారాయణస్వామి, వాసుస్వామి ఆలయ సిబ్బంది దీపక్, మారుతి తదితరులు పాల్గొన్నారు.


ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించిన దృశ్యం


ఉత్సవమూర్తులను ఆమిద్యాలకు తరలిస్తున్న దృశ్యం

కాగా 12 రోజులపాటు జరిగిన లక్ష్మినరసింహస్వామి బ్రహ్మోత్సవాలు దిగ్విజయం కావడానికి సహకరించిన వివిధ శాఖల అధికారులు, దేవాదాయశాఖ అధికారులు, ఆలయ సిబ్బంది, భక్తులకు ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయకుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు.

### కౌంటింగ్ ప్రశాంతంగా, సజావుగా జరిగేలా

# కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టాం

- ప్రతీ ఒక్కరూ తప్పకుండా ఎన్నికల నియమ నిబంధనలు పాటించాలి
- ఉల్లంగించిన వారిపై చట్టపరమన చర్యలు తప్పవు - జిల్లా ఎస్పీ గౌతమిశాలి

**అనంతపురం, మే 31 ప్రభాతవార్త ప్రతినిధి**

అనంతపురంలో శుక్రవారం కేంద్ర సాయుధ బలగాలచే నిర్వహించిన ఫ్లాగ్ మార్చ్‌లో ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ గౌతమిశాలి పాల్గొని ప్రసంగించారు. పోటీ అభ్యర్థులు ఏజెంట్లు, కౌంటింగ్ సిబ్బందితో సహకరించి ప్రక్రియ సాఫీగా జరిగేలా కృషిచేయాలన్నారు. కౌంటింగ్ జరిగే జెఎన్‌టియు పరిసరాలు.. స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్ఠమైన మూడంచెల భద్రత కొనసాగిస్తున్నామని, ప్రత్యేక పార్టీలతో పెట్రోలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కౌంటింగ్ సెంటర్ వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, అదే విధంగా 30 పోలీస్‌యాక్ట్ ఉందని తెలిపారు. 3 కిలోమీటర్ల పరిధిలో రెడ్‌జోన్ ప్రకటించామన్నారు. దృశ్యాలను కమాండ్ కంట్రోల్ పోలీసులు ఎప్పుడూ మానిటరింగ్ చేస్తుంటారన్నారు.

### కౌంటింగ్ రోజున జిల్లా అంతటా హై అలర్ట్ :

కౌంటింగ్ జరిగే జూన్ 4వ తేదిన జిల్లా అంతటా హై అలర్ట్ ప్రకటించామని ఎసీ ్ప తెలిపారు. ఎక్కడా అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పటిష్ట చర్యలు తీసుకున్నామన్నారు. కౌంటింగ్ జరిగే జిల్లా కేంద్రంతోపాటు అన్ని మున్సిపల్ పట్టణాలు, మండల కేంద్రాల్లోని సమస్యాత్మక కాలనీలు, గ్రామాల్లో ప్రత్యేక నిఘా వేశామన్నారు. రౌడీ షీటర్లు, కిరాయి హంతకులు, ట్రబుల్ మాంగర్స్ హిస్టరీ పీటర్ల కదలికలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు.

### పోలింగ్ అనంతరం జిల్లాలో పోలీసులు తీసుకున్న చర్యలు :

సమస్యలు సృష్టించే అనుమానమున్న/వీలున్న 5,978 మందిని


ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న ఎస్పీ తదితరులు

బైండోవర్లు చేయించాం, ఎన్నికల రోజు అల్లర్లు, ఘర్షణలు, అంతకు మునుపు వారిపై ఉన్న పాత కేసులను పరిగణలోకి తీసుకుని 332 రౌడీషీట్లు ఓపెన్ చేశామన్నారు. చట్టవ్యతిరేక శక్తులను హెచ్చరిస్తూ ప్రజలకు భరోసానిస్తూ సమస్యాత్మకగ్రామాలు, కాలనీలలో నిర్వహించిన ఫ్లాగ్ మార్చ్‌లు 216. కార్డెన్ సెర్చ్ ఆపరేన్లు 105, గ్రామ సందర్శనలు 934, పోలింగ్ అనంతరం తలెత్తిన ఘర్షణలు, హింసాత్మక ఘటనల్లో పాల్గొన్న 292 మంది అరెస్టు, 1621 మంది రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగర్స్, హిస్టరీ పీటర్ల కౌన్సెలింగ్. నూతనంగా 250 సిసి కెమెరాలు, పట్టణాల్లో 425 సిసికెమెరాలు ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు.

02ATP31_02ATP31.qxd 31-05-2024 PM 11:21 Page 1



## ఘనంగా డిఇఇ పదవీ విరమణ



వెంకటరమణ దంపతులను సత్కరిస్తున్న కమీషనర్, డిఇ

**హిందూపురం, మే 31 ప్రభాతవార్త**

స్థానిక మున్సిపల్ డిఇఇ వెంకటరమణ పదవీవిరమణ కార్యక్రమం శుక్రవారం సాయంత్రం ఓ ప్రైవేటు ఫంక్షన్‌హాల్‌లో ఘనంగా జరిగింది. కమీషనర్ శ్రీకాంత్‌రెడ్డి, ఎంఇ విశ్వనాథ్, డిఇ బాలసుబ్రమణ్యం, ఇతర అధికారులు, కాంట్రాక్టర్ల సంఘం ప్రతినిధులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. సహనంతో విధుల నిర్వహణ చేస్తే విజయం ఎలా సిద్ధిస్తుందో వెంకటరమణ జీవితమే ఒక ఉదాహరణ అని వక్తలు కొనియాడారు. అనంతరం వెంకటరమణ మాట్లాడుతూ పరస్పర అవగాహన, విధి నిర్వహణలో తన సతీమణి సహకారంతోనే తాను సక్సెస్‌ను సాధించినట్లు వెల్లడించారు. తదుపరి డిఇఇను ఘనంగా సత్కరించారు.

## పొగాకు ఆరోగ్యానికి హానికరం




ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

**హిందూపురం టౌన్, మే 31 ప్రభాతవార్త**

పొగాకు మనిషి ఆరోగ్యానికి హానికరమని ప్రభుత్వ దంత వైద్యనిపుణులు డాక్టర్ భూపాలం అన్నారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శుక్రవారం పట్టణంలోని జిల్లా ప్రభుత్వాసుపత్రిలో ప్రతిజ్ఞ నిర్వహించి ర్యాలీ చేపట్టారు. ఉత్పత్తుల నుండి యువతను ప్రజలను చూతన్యవంతులను చేయాలని పొగాకు దగ్గరవడం అంటే మరణానికి దగ్గర అవడమేనన్నారు. పొగాకు వాడడం వల్ల గుండె జీర్ణప్రక్రియ మానసిక ఆరోగ్యం వ్యాధి నిరోధక శ్యక్తి వ్యవస్థలపై ప్రభావం చూపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపర్‌వైజర్ లింగన్న, వైద్యులు రాజగోపాల్, అయిషా, రాణి, తదితరులు పాల్గొన్నారు.

## బాలుర ఫుట్‌బాల్ జట్టు ఎంపిక



ఎంపికైన జట్టు

**హిందూపురం టౌన్ మే 31 ప్రభాతవార్త**

సత్యసాయి జిల్లా జూనియర్ బాలుర ఫుట్‌బాల్ జట్టు ఎంపిక శుక్రవారం స్థానిక ఎంజిఎం క్రీడామైదానంలో జరిగింది. ఎంపికలో జిల్లా వ్యాప్తంగా 35 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఇందులో ఎంపికైన క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని సత్యసాయి జిల్లా ఫుట్‌బాల్ జట్టు సంఘం కార్యదర్శి మహమ్మద్ సలీం తెలిపారు. ఈ కార్యక్రమంలో లోకనాథ్, రామాంజినేయులు, విజయవాణి, క్రీడాకారులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా నిర్మిస్తే కూల్చి వేస్తాం



అక్రమ నిర్మాణాలను పరిశీలిస్తున్న కమిషనర్

**పెనుకొండ, మే 31 ప్రభాతవార్త**

నగర పంచాయితీ పరిధిలో అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు చేపడితే కూల్చి వేస్తామని నగర పంచాయితీ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణ పరిధిలోని పలు వార్డులలో అక్రమ నిర్మాణాలను ఆయన గుర్తించారు. అనుమతులు తీసుకోకుండా నిర్మించిన వారికి నోటీసులు జారీ చేయాలని టౌన్ ప్లానింగ్ సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. పట్టణంలో వెలసిన లే ఔట్లకు ఎలాంటి అనుమతులు లేవన్నారు. కొనుగోలుదారులు గు ర్తించి ప్లాట్లను కొనుగోలు చేయాలని అనుమతులు లేని లే ఔట్లతో ప్లాట్లు క ఒనుగోలు చేసి మోసపోవద్దని ఆయన సూచించారు. జర్నలిస్టు కాలనీలో అనుమతులు లేకుండా కొందరు నిర్మాణాలు చేస్తున్నారని సరైన పత్రాలు చూపించి అనుమతులు తీసుకోవాలని ఆయన అన్నారు. నిర్లక్ష్యం వహిస్తే అక్రమ నిర్మాణాలను కూల్చి వేస్తామని ఆయన తెలిపారు. రోడ్లను సైతం ఆక్రమించి నిర్మాణాలు చేస్తున్నారని రెవెన్యూ అధికారుల సహకారంతో పత్రాలను పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. నకిలీ పట్టాలతో ప్లాట్లు ఆక్రమించి నిర్మించే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుని నిర్మాణాలను కూల్చి వేస్తామని ఆయన హెచ్చరించారు. రెవెన్యూ అధికారులు ఇంటి పట్టాల సరైనవో కాదో గుర్తించి వారం లోపల తెలపాలని విఆర్‌ఓను కోరారు. ఇప్పటికే నిర్మించిన గృహాలకు నోటీసులు జారీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ రవి, టౌన్ ప్లానింగ్ అధికారి చంద్రశేఖర్, నగర పంచాయితీ సిబ్బంది హేమంత్, భాస్కర్, విఆర్‌ఓ రామాంజినమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విభిన్న ప్రతిభావంతుల సర్వేలో పాల్గొన్న ఎంఈఓ-2

**కనగానపల్లి, మే 31 ప్రభాతవార్త**



సర్వేలో పాల్గొన్న ఎంఈఓ-2 శ్రీదేవి

జిల్లాలో జరుగుతున్నటు వంటి విభిన్న ప్రతిభావంతులు సర్వేలో భాగంగా శుక్రవారం మండలంలోని విభిన్న ప్రతిభావంతులు సర్వేలో ఇంటి ఇంటికీ వెళ్లి దివ్యాంగుల పిల్లలను వారి తల్లిదండ్రుల ద్వారా ఎంఈఓ-2 శ్రీదేవి అడిగి తెలుసుకున్నారు. అలాగే కొంత మంది దివ్యాంగుల పిల్లలను ఈ సర్వేలో గుర్తించారు. ఈ సందర్భంగా ఎంఈఓ 2 శ్రీదేవి మాట్లాడుతూ.. బడి బయట ఉన్న దివ్యాంగులు పిల్లలను బడిలో నమోదు చేయుట, మూడు నుంచి ఐదు సంవత్సరాలలోపు పిల్లలను అంగన్వాడిలో నమోదు చేయుట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సహిత విద్య ఉపాధ్యాయుడు వి.జగదీశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో గొడవలు సృష్టిస్తే చట్టపరమైన చర్యలు

- డిఎస్‌పి కంజక్షన్



రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న డిఎస్‌పి కంజక్షన్

**లేపాక్షి, మే 31 ప్రభాతవార్త**

త్వరలో నిర్వహించనున్న ఎన్నికల కౌంటింగ్ దృష్ట్యా గ్రామాల్లో గొడవలు సృష్టించినా, ప్రజల శాంతిభద్రతలకు భంగం కలిగించినా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డిఎస్‌పి కంజక్షన్ హెచ్చరించారు. లేపాక్షి పోలీసుస్టేషన్‌లో శుక్రవారం మండలంలోని రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగర్స్‌కు డిఎస్‌పి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ గ్రామాల్లో గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రతి ఒక్కరూ ప్రశాంతతకు సహకరించాలన్నారు. ప్రశాంతతకు నిలయమైన గ్రామాల్లో తగాదాలు సృష్టించవద్దని హెచ్చరించారు. మండల వ్యాప్తంగా 144 సెక్షన్, 30 పోలీసుయాక్ట్ అమలులో వుంటుందన్నారు. కౌంటింగ్ రోజున డ్రోన్ కెమెరాల పర్యవేక్షణలో నిఘా వుంచడం జరుగుతుందన్నారు. మరీ ముఖ్యంగా సమస్యాత్మక గ్రామాలైన కల్లూరు, కొండూరు, లేపాక్షి, మైదుగోళం, కంచిసముద్రం, చోళసముద్రం గ్రామాల్లో ప్రత్యేక సాయుధ బలగాలను మొహరించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లేపాక్షి ఎస్‌ఐ గోపి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కాలనీలో తాగునీటి ఎద్దడి

- ఎంపిడిఓ కార్యాలయం ముందు ధర్నా



ధర్నా చేస్తున్న మహిళలతో మాట్లాడుతున్న అధికారులు

**అమరాపురం, మే 31 ప్రభాతవార్త**

మండలంలోని ఉదుగూరు గ్రామంలో రోడ్డు పక్కనే వున్న ఇందిరమ్మ కాలనీలో తాగునీటి ఎద్దడి తీవ్రంగా వుందని సమస్య పరిష్కరించాలని ఎంపిడిఓ కార్యాలయం ముందు మహిళలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీకి సంబంధించిన మహిళలు రత్నమ్మ, మీనాక్షి, లక్ష్మక్క, కాలనీ పెద్దలు నాగరాజు, మురళి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మునిస్వామి, ఈఓఆర్‌డి నాగముని ధర్నా చేస్తున్న గ్రామ ప్రజల వద్దకు వచ్చి సమస్యను అడిగారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలు మాట్లాడుతూ గత నెల రోజుల క్రితం తాగునీటి ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోవడంతో కాలనీవాసులే మరమ్మతు ఖర్చులను భరించామన్నారు. అయితే మరలా గత వారం రోజుల నుండి ట్రాన్స్‌ఫార్మర్ సమస్య ద్వారా మరలా తాగునీటి సమస్య ఏర్పడినట్లు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై గ్రామ సర్పంచు, సచివాలయంలో కూడా విన్నవించామని అయినా కూడా స్పందించకపోవడంతో మీ దృష్టికి తీసుకరావడానికి ఎంపిడిఓ కార్యాలయానికి వచ్చినట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ మీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. తక్షణం ఈఓఆర్‌డి ద్వారా తాగునీటి పరిష్కారానికి కృషి చేస్తామని వారు పేర్కొన్నారు.

## పౌరహక్కుల దినోత్సవంపై అవగాహన సదస్సు




పౌరహక్కులపై వివరిస్తున్న ఎస్‌ఐ

**అమరాపురం, మే 31 ప్రభాతవార్త**

మండలంలోని హలుకూరు గ్రామంలోని ఎస్‌సి కాలనీలో అమరాపురం ఎస్‌ఐ జనార్ధన్‌నాయుడు ఆధ్వర్యంలో పౌరహక్కుల దినోత్సవంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ కాలనీవాసులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి రాజ్యాంగంలో కల్పించిన హక్కులపై అవగాహన కల్పించారు. అదేవిధంగా చట్టాల పట్ల అవగాహన కల్పించడంతో పాటు సమాజంలో వున్న రుగ్మతలను తొలగించుకోవాలంటే ప్రతి ఇంటిలోనూ పిల్లలను బాగా చదివించి మంచి విద్యావంతులుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. దురలవాట్లకు దూరంగా వుండాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం కాలనీలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్‌ఐ రామాంజినేయులు, హెడ్‌కానిస్టేబుల్ మధుసూదన్, తదితరులు పాల్గొన్నారు.

## మారెమ్మదేవి ఆలయాన్ని సందర్శించిన బాల బ్రహ్మానంద సరస్వతి స్వామీజి



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న పిఠాధిపతి

**గోరంట్ల మే 31 ప్రభాతవార్త**

మండల పరిధిలోని గుమ్మయ్యగారిపల్లి వద్ద వెలసిన శ్రీ అన్నపూర్ణ,మారెమ్మదేవి దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమంలో నైశిశారణ్య పీఠాధిపతి బాల బ్రహ్మానంద సరస్వతి స్వామీజి సందర్శించారు.అలాగే శ్రీ మారెమ్మ దేవి ఆలయంలో ట్రస్ట్ చైర్మెన్ ఆలయ పూజారి రాజు స్వామీ ఆధ్వర్యంలో బాల బ్రహ్మానంద సరస్వతికి గోమాతకు పూజలు నిర్వహించి దేవాలయంతకు విచ్చేసిన భక్తులతో కలిసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం భక్తులకు స్వామీజి ప్రవచనాలను వనిపించారు.ఆలయ ట్రస్ట్ చైర్మెన్ పిఠాధిపతిని పూల మాలలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## సంస్థ ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించండి

- ఆర్డీటి ఎడ్యుకేషనల్ డైరెక్టర్ మోహన మురళి



విద్యార్దులనుద్దేశించి మాట్లాడుతున్న ఆర్డీటి ఎడ్యుకేషన్ సెక్టార్ డైరెక్టర్ మోహన్ మురళి

**బత్తలపల్లి, మే 31 ప్రభాతవార్త**

ప్రభుత్వ బడుల్లో పదవతరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరచి కార్పొరేట్ కళాశాలల్లో చదువుకోవాలనే లక్ష్యం వున్న విద్యార్దులకు ఆర్డీటి సంస్థ ఎంతో ప్రోత్సాహం అందిస్తోందని, సంస్థ అందిస్తోన్న ప్రోత్సాహంతో విద్యార్దులు ఉన్నత చదువులు చదివి సమాజంలో తగిన గౌరవం సంపాదించుకోవాలని ఆర్డీటి ఎడ్యుకేషన్ సెక్టార్ డైరెక్టర్ మోహన్ మురళి అన్నారు. శుక్రవారం స్థానిక ఆర్డీటి ఫీల్డ్ కార్యాలయంలో బత్తలపల్లి రీజియన్ పరిధిలో ఆర్డీటి సెట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరచి ఉన్నత విద్య కోసం ఎంపికైన విద్యార్దులతోనూ, వారి తల్లిదండ్రులతోనూ ఆర్డీ ప్రమీల అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పదవతరగతిలో ప్రభుత్వ పాఠశాలల్లో 500కు పైబడి మార్కులు సాధించిన వారికి ఆర్డీటి సెట్ నిర్వహించారన్నారు. ఈ సెట్‌లో బత్తలపల్లి రీజియన్‌లో 758మంది పరీక్షలకు హాజరు కాగా వారిలో 102మందిని కుటుంభ ఆర్దిక సర్వే కోసం ఎంపిక చేశారు. ఈ సర్వేలో 62మంది విద్యార్దులు ఇంటర్ చదివేందుకు ఎంపికయ్యారన్నారు. వీరికి విజయవాడ, అనంతపురం, తిరుపతి, కర్నూలు తదితర ప్రదేశాలలో కార్పొరేట్ కళాశాలలో సంస్థ ఖర్చుతో చదివిస్తారన్నారు. వీరు ఇంటర్‌లో మంచి మార్కులతో ఉత్తీర్ణులైతే ఇంజనీరింగ్ సైతం సంస్థ ఖర్చుతో చదివిస్తుందన్నారు. ఆర్డీటి సంస్థ ఇప్పటి వరకు వేల మందిని ఉన్నత చదువులు చదివించిందని, నిరుపేదలు ఉన్నత చదువులు చదివితే వారి కుటుంబాల్లోనూ సంతోషాలు వెల్లివిరిసి అభివృద్దిలోకి వస్తారన్న తలంపుతో దివంగత ఫాదర్ ఫెర్రర్ ఈ నిర్ణయం తీసుకున్నారన్నారు. ఆయన ఆశాయాలను వమ్ముచేయకుండా మీరు కూడా ఉన్నత చదువులు చదివి సమాజంలో మంచి గౌరవ ప్రదమైన ఉద్యోగం సాధించినట్లయితే ఫాదర్ ఫెర్రర్ ఆత్మ ఎంతో సంతోషిస్తుందన్నారు. గత 20సంవత్సరాల క్రితం ప్రారంభించిన ఈ కార్యక్రమం దిగ్విజయంగా విద్యార్దులు ప్రతిభ కనబరచి ముందుకు అడుగులు వేయడంతో ఈ యేడు ఆర్డీటి సెట్ ద్వారా విద్యార్దులు ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఇక్కడ ప్రతిభ కనబరచిన 62మంది విద్యార్దులకు జూన్ 8న అనంతపురం ఆర్డీటి కార్యాలయంలో సమావేశం వుంటుందన్నారు. ఈ సమావేశంలో ఏటిఎల్ రుక్మాంగదతో పాటు రీజినల్ పరిధిలోని ఏటిఎల్‌లు, ఆర్డీటి సిబ్బంది, విద్యార్దుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు అందరూ నడుంకట్టాలి



పర్యావరణ పరిరక్షణపై ర్యాలి నిర్వహిస్తున్న దృశ్యం

**బత్తలపల్లి, మే 31 ప్రభాతవార్త**

సమాజంలో రోజరోజుకు పెరిగి పోతున్న పర్యావరణ కాలుష్యం వలన మానవజాతితో పాటు పశు, పక్షాదులు సైతం అనేక రోగాల బారిన పడి మరణిస్తున్నాయని, దీనిని అరికట్టాలంటే అందరూ పర్యావరణ పరిరక్షణకు నడుం కట్టాల్సిన అవసరమొచ్చిందని ఏపి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ కిషోర్‌రెడ్డి, అసిస్టెంట్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ క్రిష్ణారెడ్డి, ఆర్డీటి ఆసుపత్రి మెడికల్ డైరెక్టర్ ప్రవీణ్‌కుమార్‌లు పిలుపునిచ్చారు. జూన్ 5వ తేదీన అంతర్జాతీయ పర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఏపి కాలుష్య నియంత్రణా మండలి, అనంతపురం రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్టు బత్తలపల్లి వారి సహకారంతో ఆర్డీటి వ్యవస్థాపకులు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఘాట్ వద్ద నుండి ఆర్డీటి ఆసుపత్రి మీదుగా ఆడిటోరియం వరకు ర్యాలి నిర్వహించారు. అనంతరం ఆడిటోరియంలో పర్యావరణ అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పర్యావరణ కాలుష్యం, దాని ద్వారా ఎదుర్కొంటున్న సమస్యలు, పర్యావరణ పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. ఈ సమావేశంలో ఆర్డీటి వైద్యులు రఘుప్రకాష్‌రెడ్డి, డాక్టర్ మనోరంజన్, హనుమంతరెడ్డి, మోహన్‌రెడ్డి, బడ్లబ్యాంక్ కిషోర్, నర్సింగ్ విద్యార్దులు పాల్గొన్నారు.

## రాజకీయ నాయకులతో పోలీసుల సమావేశం



సమావేశంలో పలు సూచనలు చేస్తున్న పోలీసులు

**రామగిరి, మే 31 ప్రభాతవార్త**

శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ మాధవరెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం రామగిరి మండల పరిధిలో ఉన్న అన్ని రాజకీయ పార్టీల ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేయగా ధర్మవరం డిఎఈస్పీ, రామగిరి సిఐ సమావేశమునకు హాజరయ్యారు. ఈ నెల 4న జరగబోయే అసెంబ్లీ, పార్లమెంట్ సాధారణ ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. రామగిరి మండలంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుంది కావున ప్రజలు ఎవరు కూడా గుంపులు గుంపులుగా ఏర్పడి ప్రజాశాంతికి భంగం కలిగించరాదు. మండలంలో 30 పోలిస్‌యాక్ట్ అమలులో ఉంటుంది కనుక సభలు సమావేశాలు, ర్యాలీలు నిర్వహించడానికి అనుమతులు లేవు, కావున గెలిచిన పార్టీకి చెందిన వ్యక్తులు ఎవరు కూడా విజయోత్సవ ర్యాలీలు నిర్వహించరాదు. వీటితోపాటు పలు సూచనలు, సలహాలు అందించారు.

## దళారులతో జర జాగ్రత్త

**అగళి, మే 31 ప్రభాతవార్త**

మండలంలో ఖరీఫ్ రైతులకోసం 40 శాతం సబ్సిడితో ప్రభుత్వం వేరుశనగ విత్తన కాయలను పంపిణీ చేస్తోంది. గత ఏడాది ఇదే ఆర్‌బికె కేంద్రాల ద్వారా విత్తన కాయలను పంపిణీ చేసింది కానీ ప్రభుత్వం ఇచ్చే ధరకు పక్కన ఉన్న కర్ణాటక రాష్ట్రం శిర, మ ధుగిరి, తుమకూరు తదితర ప్రాంతాల్లో 2వేల నుంచి 3వేల వరకు క్వింటాల్‌కు ఇక్కడిచ్చే ధర కన్నా అధికంగా ఉండటంతో దళారులు చాకచక్యంగా, సైలెంట్‌గా రైతుల నుంచి పాస్ పుస్తకాలను తీసుకుని సర్వే నెంబర్లను ఖాతా నెంబర్లను ఆర్‌బికె కేంద్రాల్లో నమోదు చేయించి విత్తన కాయల బస్తాలను తీసుకెళ్తున్నారు. 5200 రూపాయలకు 3 బస్తాలను ప్రభుత్వం అందిస్తే అదే కర్ణాటక రాష్ట్రంలో 5 వేల నుంచి 8 వేల వరకు ఆ విత్తన కాయలకు ధర పలుకుతోంది కావున దళారులు సైలెంట్‌గా రైతుల పాస్ పుస్తకాలను స్వాధీనం చేసుకుని ఆర్‌బికె కేంద్రాలకు వెళ్లి విత్తన కాయలను తీసుకెళ్తారు. ప్రభుత్వం ఉన్నత ఆశయాలతో రైతుల శ్రేయస్సు దృష్ట్యా అందించే వేరుశనక్కాయలు రైతులకు చేరాలి కానీ దళారులకు చేరరాదు.

## జిల్లాలో పోలీసుల విస్తృత తనిఖీలు



తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది.

**పుట్టపర్తి మే 31 ప్రభాతవార్త**

శ్రీసత్యసాయి జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు కౌంటింగ్ దృష్ట్యా శ్రీసత్యసాయి జిల్లాలో శుక్రవారం ఉదయం విస్తృతంగా గ్రామాలలో కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించి తనిఖీలు నిర్వహించారు.జిల్లాలోని పలు పోలీసు స్టేషన్‌లు పరిధిలో సిఐ ఎస్ఐ ల ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందితో వారి పరిధిలో ఉన్న గ్రామాల్గో ద్విచక్ర వాహనాలు వాహన పత్రాలు తనిఖీ చేసి రికార్డులు లేని వాహనాలను గుర్దించి నిల్లాలు పై సోదాలు నిర్వహించారు.అనుమానిత గల వ్యక్తులు పై ఆరా తీసి అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేస్తున్న జిల్లా పోలీసులు కౌంటింగ్ అనంతరం ఎక్కడా కూడా ఎవరు ఎలాంటి అల్లర్లు గొడవలు వెళ్ళకుండా ఉండాలని పోలీసులు హెచ్చరించారు.

## పదవీ విరమణ పొందిన ఎస్బి ఎస్సైకి ఆత్మీయ వీడ్కోలు



వెంకటేష్‌ను సన్మానిస్తున్న ఎస్బి సిబ్బంది.

**పుట్టపర్తి రూరల్ మే 31 ప్రభాతవార్త**

స్పెషల్ బ్రాంచ్ శాఖలో ఎస్ఐ గా విధులు నిర్వహిస్తు వెంకటేష్ శుక్రవారం పదవీ విరమణ పొందారు.ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఆయనకు ఆత్మీయ విడ్కోలు సభ నిర్వహించారు.ఉద్యోగ బాధ్యతలు నిర్వర్ధించి కర్తవ్య నిర్వహణలో చిత్తశుద్ధి అంకిత భావంతో పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు విశిష్ట సేవలందించి పదవీ విరమణ పొందిన వెంకటేశులు సేవలు మరువలేనివని ఎస్బి సిఐ బాలసుబ్రమహ్యాం రెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా తన తోటి ఉద్యోగులు దుశ్యాలువాలతో పూలమాలలు వేసి వీరిని సన్మానించారు.అనంతరం ఆత్మీయ విడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా సైబర్ క్రైమ్ సిఐ హేమంత్ కుమార్ ఎస్బి ఎస్ఐ ప్రదీప్ కుమార్ ఎస్బి సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి రైతుకు నాణ్యమైన వేరుశనగ విత్తనాన్ని పంపిణీ చేస్తాం

- వ్యవసాయ అధికారి ముస్తఫా వెల్లడి

**ధర్మవరం రూరల్, మే 31 ప్రభాతవార్త**

ధర్మవరం మండలం వ్యాప్తంగా ప్రతి రైతుకు నాణ్యమైన వేరుశనగ విత్తన పంపిణీ చేస్తామని వ్యవసాయ అధికారి ముస్తఫా ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొదటి విడతలో 2000 క్వింటాళ్ల వచ్చాయని ఇప్పటి వరకు మండల వ్యాప్తంగా 2800 రైతులు రైతు భరోసా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేసుకున్నారని ఇందులో 2300 మంది రైతులకు వేరువనగ విత్తనం సద్వినియోగం చేసుకున్నారని ఆయన తెలిపారు. రైతులు తీసుకున్న వేరుశనగ విత్తన బ్యాగులో ఎలాంటి డ్యామేజ్ ఉన్న తిరిగి ఆ బ్యాగును రైతు భరోసా కేంద్రాల్లో వెనుతిరిగి ఇచ్చి కొత్త బ్యాగులను పొందవచ్చు అన్నారు. రైతులకు తోడ్పాటును అందించేందుకే ప్రభుత్వం సబ్సిడితో విత్తనాలు పంపిణీ చేయడమే కాకుండా వారు పంట సాగు చేసేందుకు అవసరమైన పరికరాలతోఆపటు మందులను రైతు భరోసా కేంద్రాలలో అందించడం జరుగుతుందని రైతులు ఈ విషయాన్ని గ్రహించి వ్యవసాయ శాఖ అందించే ఈ సేవలను సద్వినియోగం చేసుకొని పంటలు పండించుకోవచ్చని మండల వ్యవసాయ శాఖ అధికారి ముస్తఫా తెలియజేశారు.

## పొగాకు మానవ మనుగడకు ముప్పు

**సత్యసాయి జిల్లా (వైద్యం) మే 31 ప్రభాతవార్త**

ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పుట్టపర్తి నందు పొగాకు వ్యతిరేకత పై జిల్లా ఎన్‌సిడి సిడి మరియు ఆర్‌బిఎస్‌కె ప్రోగ్రాం అధికారి డాక్టర్ నివేదిక డిపిఎమ్ఓ డాక్టర్ కెసి కుళ్లాయప్ప నాయక్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశం చాలా మంది ప్రజలు పొగాకు పదార్థాలకు బానిస అవుతున్నారన్నారు.అందులో ఎక్కువగా వ్యవసాయ కూలీలు భవన నిర్మాన కార్మికులు వలస కూలీలు మరియు అధిక ఒత్తిడికి లోనవుతున్న ఉద్యోగులు ఉన్నారు.ఈ మత్తు వాడకం వలన తాత్కాలిక ఉపశమనం పొందినప్పటికి అనేక రకాల రొగాలు అయినటువంటి నొటి క్యాన్సర్ ఉపిరి తిత్తుల క్యాన్సర్ కాలేయ క్యాన్సర్ క్షయ గుండె జబ్బులకు గురి అయి అనేక మంది ప్రాణాలు కొల్పొతున్నారు.తద్వారా వారి పిల్లలు బలకార్మికులుగా మారుతున్నరు.కనుక హెల్త్ ప్రోవర్స్ అయిన మనం ఈ రొజు నుండి ఒక్కొక్క అధికారి పొగాకు పదార్థాలకు బానిసలుగా ఉన్న వారిని దత్తత తీసుకొని పోగాకు మాన్పంచాలని తెలియజేశారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫిసర్ డాక్టర్ మునిచంద్రిక మాట్లాడుతూ పొగాకు పదార్థాలు నేడు చదువుకుంటున్న విద్యార్థులు కూడా చిన్న వయసులోనే ఒక ఫ్యాషన్ గా అలవాటు చేసుకొని బానిసలవుతున్నారు కనుక మనం ఇలాంటి వారిని ప్రాథమిక స్థాయిలోనే గుర్తిస్తూ వారిని పొగాకు పదార్థాలు వాడకుండా ఆపాలన్నారరు.అనంతరం జిల్లా కమ్యూనిటీ మొబిలైజర్ త్రిలోకనాధ్ మాట్లాడుతూ పలు రకాల సెక్షన్ గురించి వివరించారు.ఈ సెక్షన్ పొగాకు పదార్థలను బహిరంగ ప్రదేశాల్గొ ఉపమోగించిన వారిని అలాగే ప్రభుత్వ కార్యాలయాలకు 300 అడుగుల దూరంలో వాడినా లైసెన్స్ లేకుండా ఉత్పత్తి చేసిన తేదా అమ్మినా వారిపై చర్యలు జరిమానాలు జైలు శిక్ష ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎపిడిమాలజిస్ట్ బాలాజి సామాజికి ఆరొగ్య అధికారి నగేష్,లలితకుమారి సుపర్వైజర్లు చంద్రకళ ఏఎన్ఎమ్ లు ఆశాలు పాల్గొన్నారు.

## 3వ తేది నుంచి మందు దుకాణాలు బంద్ చేయాలి..

- ఎక్సైజ్ సిఐ గౌరి ప్రియ

**ధర్మవరం రూరల్, జూన్ 31 ప్రభాతవార్త**

లోక్ సభ, శాసనసభ సాధారణ ఎ న్నికల ఓట్ల లెక్కింపు జూన్ 4వ తేదిన నిర్వహిస్తున్న దృష్ట్యా ఏపి ఎక్సైజ్ చట్టం, ప్రజా ప్రాతినిధ్య చట్టం ప్రకారం శ్రీ సత్యసాయి జిల్లాలోని అన్ని ప్రభుత్వ మద్యం దుకాణాలు బార్లు, కల్లు దుకాణాలు జూన్ 3వ తేది నుంచి 5వ తేది వరకు అనగా మూడు రోజులపాటు పూర్తిగా బంద్ చేయాలని ఎక్సైజ్ గౌరీ ప్రియ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు. తాము తెలిపిన నియమాలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలతోపాటు లైసెన్స్ కూడా రద్దు చేస్తామని వారు హెచ్చరించారు.

# ఎన్నికల కౌంటింగ్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**- ఎన్‌పికుంట మండలంలో 30 పోలీస్ యాక్ట్ అమలు - విజయోత్సవ ర్యాలీలు నిర్వహించడానికి అనుమతులు లేవు**
**- గొడవలు పడినవారిపై రౌడీషీట్లు, జిల్లా బహిష్కరణ - డ్రోన్ కెమెరాలతో మండలంలో ప్రత్యేక నిఘా - ఎన్‌పికుంట ఎస్సై శ్రీధర్**

నంబులపూలకుంట, మే 31, ప్రభాతవార్త:
జూన్ 4వ తేదిన జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా శ్రీసత్యసాయి జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు కదిరి డిఎస్పి ఉత్తర్వుల మేరకు శుక్రవారం ప్రజలకు పలు జాగ్రత్తలు, సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. సత్యసాయి జిల్లా వ్యాప్తంగా 144 సెంక్షన్ అమలులో ఉంది కాబట్టి ప్రజలు ఎవరూ గుంపులు గుంపులుగా ఉండి ప్రజాశాంతికి భంగం కలిగించరాదన్నారు. అదేవిధంగా నంబులపూలకుంట మండలంలో 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉందనీ సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించడానికి అనుమతి లేదనీ, బాణాసంచా పేల్చరాదాని, అంతేకాకుండా టపాసులు, అక్రమంగా నిల్వ ఉంచి రహస్యంగా విక్రయించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, గెలిచిన పార్టీకి సంబంధించిన వ్యక్తులు ఎవరూ కూడా పెద్ద పెద్ద లౌడ్ స్పీకర్లు, డిజేలు పెట్టుకొని సంబరాలు, విజయోత్సవ ర్యాలీలు నిర్వహించరాదన్నారు. డిజే బాక్స్‌లు, లౌడ్ స్పీకర్లు అద్దెకిచ్చు వారిపై కూడా ఎన్నికల కోడ్ ఉల్లంఘనల క్రింద పరిగణించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా ఎవరైనా గొడవపడితే వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకొని వారిపై రౌడీషీట్లు, జిల్లా బహిష్కరణ లేదా పీడి యాక్ట్ అమలు చేయబడతాయన్నారు. కౌంటింగ్ సందర్భంగా కేంద్ర సాయుధ బలగాలు, ఆర్మ్‌డ్ పోలీసులు మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జంగగకుండా పెట్రోలింగ్ చేస్తూ నిరం తర నిఘా ఉంచబడుతుందనీ, జూన్ 3, 4, 5 తేదీలలో ప్రభుత్వం మద్యం విక్ర యాలు నిలిపివేయడం వలన గ్రామా లలో గానీ, హోటళ్ళు, డాబాలు, రెస్టారెం ట్‌ల లోగానీ అక్రమ ంగా మద్యం అమ్మకాలు జరిపే వారిపై ప్రత్యేక నిఘా ఉంచి అక్ర మంగా మద్యం అమ్మిన వారిపై చట్టప్ర కారం కఠిన చర్యలు తీసుకొబడునని హెచ్చ రించారు. బైక్‌లకు, ఏ ఇతర వాహనా లకు సైలెన్సర్‌లు తీసివేసి పెద్ద పెద్ద శబ్ధాలు చేసుకుంటూ ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా వాహనాలు నడుపువారిపై కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా మండలంలో మొత్తం డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా ఉంటుంది కాబట్టి ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించినా, అల్లర్లు సృష్టించినా, ప్రజల శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా డ్రోన్ కెమెరా సహాయంతో కారకులను గుర్తించి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకొబడునని నంబుల పూలకుంట ఎస్పై శ్రీధర్ హెచ్చరించారు.


ఎస్సై శ్రీధర్

## ఓటమి భయంతోనే సజ్జల రెచ్చగొట్టే వ్యాఖ్యలు

**- సిద్ధాంతాలు, క్రమశిక్షణకు మారుపేరు టిడిపి**
**- మీడియా సమావేశంలో కందికుంట..**

కదిరి, మే 31 ప్రభాతవార్త
చీఫ్ ఎలక్షన్ ఏజెంట్ల సమావేశంలో ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామ కృష్ణారెడ్డి వ్యాఖ్యలు సభ్య సమాజం ప్రజాస్వామ్యవాదులు అసహించుకునే రీతిలో ఉన్నాయని కదిరి నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ ఆరోపించారు. శుక్రవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్డీఏ కూటమి అధికారం లోకి వస్తున్న వాతావరణం పూర్తి స్థాయిలో నెలకొందని ఓటమి తట్టుకోలేక సజ్జల రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. రూల్స్ పాటించని పార్టీ వైసీపీ అని ఆ పార్టీకి ఏ మాత్రం సిద్ధాంతాలు ఉండవన్నారు. సిద్ధాంతాలు క్రమశిక్షణకు మారు పేరు టిడిపి అని చట్టబ ద్ధంగా వెళ్దామని చట్టాన్ని గౌరవించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. టిడిపి శ్రేణులకు విజ్ఞప్తి చేస్తున్న ఎవరైనా అవాంఛనీయ సం ఘటనలకు ప్రేరేపించిన సంయమనం పాటించాలన్నారు. ఎన్నికల్లో గెలవబోతున్నామని విజయాన్ని ప్రజల కోసం ఈ ప్రాంత అభివృద్ధి కోసం వినియోగించే విధంగా ఆలోచన చేద్దామని స్పష్టం చేశారు.


సమావేశంలో మాట్లాడుతున్న కందికుంట వెంకట ప్రసాద్

## కరువు మండలంగా యాడికి

**- పెట్టుబడి రాయితీ మంజూరు కొరకు ప్రభుత్వానికి నివేదిక**

యాడికి, మే 31 ప్రభాతవార్త
యాడికి మండలాన్ని ప్రభుత్వం కరువు మండలంగా ప్రకటించినందుకు వ్యవసాయాధికారి మహబూబ్‌బాష, సిబ్బంది ఆధ్వర్యంలో రైతుల విరాలను సేకరించి ప్రభుత్వానికి నివేదిక పంపినట్లు శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. 2023 రబీ సీజన్‌లో యాడికి మండలాన్ని ప్రభుత్వం కరువు మండలంగా ప్రకటించినందున వర్షాభావ పరిస్థితుల వల్ల దెబ్బతిన్న పంటలకు రైతుల జాబితాను సిద్ధం చేసి ప్రభుత్వానికి పెట్టుబడి రాయితీ మంజూరు కొరకు నివేదికలను సమర్పించినట్లు మండల వ్యవసాయాధికారి తెలిపారు. మండల వ్యాప్తంగా 701 మంది రైతులు 921.56 హెక్టార్లలో దాదాపుగా 92 లక్షల రూపాయల కొరకు ప్రభుత్వానికి నివేదిక పంపించినట్లు ఆయన పేర్కొన్నారు.

## అగాపే వృద్ధాశ్రమంలో అన్నదానం

యాడికి, మే 31 ప్రభాతవార్త
మండల కేంద్రం కమలపాడు రోడ్డులో వున్న అగాపే ఆశ్రమంలో శుక్ర వారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కవిత, జగదీష్ దంపతులు తమ కుమార్తె ప్రణవి జన్మదినాన్ని పురస్కరించుకుని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆశ్రమ నిర్వాహకుడు ప్రసాద్ తెలిపారు. ఉపాధి కోసంలో ముంబాయిలో స్థిరపడిన ఈ కుటుంబం ప్రత్యేకంగా యాడికి స్వగ్రామానికి వచ్చి ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదానం నిర్వహించడం పట్ల పలువురు వారిని ప్రశంసించారు. వీరి వివాహ వార్షికోత్సవమునకు పలువురు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కుటుంబసభ్యులు గంగన్న, సుంకన్న, గంగాధర్, నవిత, వృద్ధులు, తదితరులు పాల్గొన్నారు.


వృద్ధులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

## రాని నిధులకు ఆడిట్ ఎందుకు ..?

**- విద్యాశాఖలో మరో విచిత్ర లీల**

తనకల్లు, మే 31, ప్రభాతవార్త:
మండలంలోని 26 ప్రభుత్వ పాఠశాలలకు ఆయా పాఠశాల నిర్వహణ నిమిత్తం ప్రతి సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం రూ. 5 వేల నుండి రూ. 25వేల రూపాయల వరకు నిధులను మంజూరు చేయడం జరుగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలకు మంజూరు చేసిన నిధులలో పాఠశాలకు ఏఏ ఖర్చులు చేశారో తెలపాలని ఆడిట్ చేయడం మామూలే. కానీ 2023-24 విద్యా సంవత్సరానికి ఏ పాఠశాలకు పాఠశాల నిధులు విడుదల కాలేదు కానీ మండలంలోని 26 ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు నేడు శనివారం కదిరిలో ప్రభుత్వ ఆడిటర్‌లచే ఆడిట్ చేయించుకోవాలని విద్యాశాఖ అధికారులు ఉత్తరు వ్యులు జారీ చేశారు. ఇలా పాఠశాలలకు మంజూరు కానీ నిధులకు ఆడిట్ ఎందుకు చేయించాలి..ఎలా చేయించాలో అర్థంకాక పాఠశాల ప్రధానోపాధ్యాయులు తలలు పట్టుకుంటున్నారు. విద్యాశాఖలో ఇది మరో విచిత్ర లీల లాంటిదని, ఉపాధ్యాయులపైన ప్రభుత్వానికి ఇంకా కసితీరినట్లు లేదని ఉపాధ్యాయులు వాపోతున్నారు.

## గ్రామాల్లో శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే చర్యలు

**- ఎస్ఐ హేమాద్రి**

పుట్లూరు, మే 31 ప్రభాతవార్త
గ్రామాల్లో శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే చర్యలు తప్ప వని ఎస్ఐ హేమాద్రి హె చ్చరించారు. శుక్రవారం ఆ యన మండలంలోని సూరే పల్లి గ్రామంలో గ్రామస్తులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ దృష్ట్యా ఎవరూ ఎలాంటి గొడవలకు పాల్పడరాదన్నారు. ఏవైనా సమస్యలు వుంటే తమ దృష్టికి తీసుకరావా లన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.


గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్ఐ

## ఎన్‌డిఏ కూటమి గెలవాలని శ్రీవారికి మొక్కులు

పుట్లూరు, మే 31 ప్రభాతవార్త
ఎన్నికల ఫలితాల్లో శింగనమల నియోజకవర్గం ఎన్‌డిఏ కూటమి అభ్యర్థి బండారు శ్రావణితో పాటు దేశంలో కూడా ఎన్‌డిఏ కూటమి అధికారంలోకి రావాలని కోరు కుంటూ బిజెపి శింగనమల అసెంబ్లీ కో కన్వీనర్ కుందు శ్రీనివాసులరెడ్డి, బిజెపి కార్యకర్తలు అలిపిరి మార్గం ద్వారా శ్రీవారి దర్శనానికి వెళ్లి తమ మొక్కులు చెల్లించుకున్నారు.


అలిపిరి నుండి తిరుమలకు వెళుతున్న దృశ్యం

## రైతుల భూములు కబ్జా చేసిన ప్రతాప్‌రెడ్డిని ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడిస్తాం

**- బాధిత రైతులచే గ్రాడ్యుయేట్ ఓటర్లకు విజ్ఞప్తి**


పత్రికాగోష్టిలో మాట్లాడుతున్న కర్ణాటక మాదిగ రక్షణ వేదిక నాయకుడు కరియప్ప గుడిమని

బళ్లారి, మే31, ప్రభాతవార్త; రైతుల భూముల్ని ఆక్రమించి తన పేరిట కబ్జా చేసి శ్రీమంతుడిగా ఉన్న ఎన్.ప్రతాప్‌రెడ్డి పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్వతంత్ర్య అభ్యర్థిగా ఏ ముఖం పెట్టుకుని తిరుగుతున్నారని, ఈ ఎన్నికల్లో అతడిని చిత్తుగా ఓడిస్తామని గ్రాడ్యుయేట్ ఓటర్‌లను కలిసి ప్రతాప్‌రెడ్డికి ఓటు వేయకూడదని విజ్ఞప్తి చేస్తామని కర్ణాటక మాదిగ రక్షణ వేదిక సీనియర్ నాయకుడు కరియప్పగుడిమని తెలిపారు. నగరంలోని ఓ ప్రయివేట్ హోటల్‌లో శుక్రవారంనాడు పత్రికాగోష్టిలో మాట్లాడిన ఆయన బుద్ధిమంతులైన గ్రాడ్యుయేట్ ఓటర్లు ఇటువంటి భూముల దొంగకు ఓటు వేయకూడదని, డబ్బు బలంతో ప్రభుత్వ అధికారుల్ని చేతిబొమ్మలుగా చేసుకుని ఎంతోమంది రైతుల్ని వంచనకు గురి చేశారని ఆరోపించారు. బళ్లారిలో ప్రతాప్‌రెడ్డి చేసిన మోసాలు, కుతంత్రాలు ప్రజలకు తెలుసునని, ఆయనకు వ్యతిరేకంగా మాట్లాడితే అట్రాసిటీ, హత్యాయత్నం కేసులు పెట్టి బెదిరిస్తారని చెప్పారు. ఇటువంటి వ్యక్తి ఈశాన్య పట్టభద్రుల క్షేత్రానికి స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేయడం పెద్ద ఘోరమని చెప్పారు. ప్రతాపరెడ్డి కారణంగా అన్యాయానికి గురై కష్టం అనుభవిస్తున్న వందలాది మంది కుటుంబాలు పడుతున్న వేదన చూసి అయినా ప్రతాపరెడ్డిని ఓడించాలని ప్రజ్ఞావంత గ్రాడ్యుయేట్ ఓటర్లకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. నగరశివారులో బండిహట్టి గ్రామానికి సమీపంలో సర్వేనంబర్ 715లో 44 రైతు కుటుంబాలు, 135 ఎకరాల భూమిలో 1971 టెనెంట్ యాక్ట్ ప్రకారం మాదిగలతో పాటు కురుబ, ఈడిగ, చాకలి, మైనార్టీ తదితర సముదాయాలకు చెందిన రైతులకు ప్రభుత్వం 135 ఎకరాల భూమిని పంపిణీ చేసింది. నాటి నుంచి నేటివరకు వందలాది కుటుంబాలు ఇదే భూమిలో సాగు చేసుకుంటూ జీవనం గడుపుతున్నారన్నారు. 2003 నుంచి 2005 వ్యవధిలో నారా ప్రతాప్‌రెడ్డి టీఎస్ నంబర్ 1069, 1070, 1071లుగా చేసుకుని 135 ఎకరాల భూమిని భోగస్ రికార్డులు సృష్టించారన్నారు. ఈ భూమిపై కన్నువేసిన ప్రతాప్‌రెడ్డి 2006లో తన పేరిట, భార్య శైలజారెడ్డి పేరిట మొత్తం 135 ఎకరాల భూమిని ప్రస్తుతం ఉన్న భూమి అసలు యజమానుల నుంచి కొనుగోలు చేసినట్లు భోగస్ దాఖలాలు సృష్టించుకొని నిరుపేద రైతుల కడుపు కొట్టారన్నారు. వందలాది కుటుంబాలు ప్రతాప్‌రెడ్డి కారణంగా కోర్టులకు కేసులపై తిరగాల్సి వస్తుందని, దీంతో రైతులు నలిగిపోయారని ఆరోపించారు. ఇటువంటి నేపథ్యం గల ప్రతాప్‌రెడ్డి పట్టభద్రుల క్షేత్రం నుంచి గెలిస్తే ఏమి జరగవచ్చో అనేది ప్రజ్ఞావంతులైన గ్రాడ్యుయేట్ ఓటర్లు ఆలోచించాల్సిన ఆవశ్యకత ఉన్నదన్నారు. ఎటువంటి కారణానికి ఇటువంటి నీతిమాలిన నడతలేని నాయకుడు ప్రతాపరెడ్డికి ఓటు వేయకూడదని కరియప్ప గుడిమని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంలో బండిహట్టి మోహన్, జిల్లా కురుబ సంఘం కార్యదర్శి మోహన్, నాగరాజ్, రమేష్, జనశక్తి సంఘం కుమార్, ఈ.కుమారి, శాంతయ్య, శంకరయ్య, హరి, నాగరాజు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 4న బళ్లారి లోక్‌సభ క్షేత్రం ఎన్నికల కౌంటింగ్


**- 19 రౌండ్లలో ఓట్ల లెక్కింపు**
**- జిల్లాధికారి ప్రశాంత్‌కుమార్ మిశ్రా**

బళ్లారి, మే31, ప్రభాతవార్త;
ఏప్రిల్ 17న జరిగిన బళ్లారి లోక్‌సభ క్షేత్రం ఎన్నికలకు సంబంధించి ఓట్ల లెక్కింపు జూన్ 4వ తేదీన నగరంలోని ఆర్‌వైఎంఈసీ ఇంజనీరింగ్ కాలేజీలో ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని, మొత్తం 19 రౌండ్లలో లెక్కింపు కార్యం జరుగుతుందని జిల్లాధికారి, జిల్లా ఎన్నికలాధికారి ప్రశాంత్‌కుమార్ మిశ్రా తెలిపారు. జిల్లాధికారి కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో శుక్రవారం పత్రికాగోష్టిలో మాట్లాడిన ఆయన తొలుత పోస్టల్ ఓట్ల లెక్కింపు జరుగుతుందని, అనంతరం 8;30 గంటల నుంచి ఈవీఎంల ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని, ఇందుకోసం 8 గదుల్లో ఓట్ల లెక్కింపు కార్యాన్ని చేపట్టినట్లు, సుమారు 14 టేబుళ్లు ఉంటాయని, ఒక్కో రౌండ్‌కు 14 ఈవీఎంల లెక్కింపు జరుగుతుందన్నారు. కౌంటింగ్ కార్యానికి 463 మంది సిబ్బందిని నియమించినట్లు, వారికి ఇప్పటికే రెండు దఫాల శిక్షణ ఇచ్చినట్లు చెప్పారు. ఓట్ల లెక్కింపు కార్యం మధ్యాహ్నం 3 గంటల సమయం వరకు కొనసాగే అవకాశం ఉన్నదన్నారు. అధీకృత ఫలితం 4 గంటలకు వెలువడుతుందన్నారు. అయితే ఎప్పటికప్పుడు అభ్యర్థుల ఆయా రౌండ్లలో పొందిన ఓట్ల వివరాలు ఎప్పటికప్పుడు కౌంటింగ్ సెంటర్‌లలో ఏర్పాటు చేసిన అనౌన్స్‌మెంట్ విధానం ద్వారా తెలియపరచడం జరుగుతుందన్నారు. కౌంటింగ్ రోజున 144 సెక్షన్‌ను విధించినట్లు, ఆరోజున మద్యం విక్రయాలపై నిషేధం విధించినట్లు చెప్పారు. ఏఎస్పీ రవికుమార్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ దృష్ట్యా భద్రతకు ఐదుగురు డీయస్పీలతో పాటు 15 మంది ఇన్‌స్పెక్టర్లు, 25 మంది పీఎస్ఐలు, 40 ఏఎస్ఐలు, 400 మంది పోలీస్ కానిస్టేబుళ్లు, నాలుగు కేఎస్ఆర్‌పీ బెటాలియన్‌లు, నాలుగు డీఏఆర్ బెటాలియన్ల పోలీసు దళాలను నియమించినట్లు, వీరితో పాటు ఇప్పటికే కేంద్ర సాయుధ బలగాలు కౌంటింగ్ కేంద్రంలో బందోబస్తుకు నియమించినట్లు వివరించారు.


సమావేశంలో ప్రసంగిస్తున్న జిల్లాధికారి ప్రశాంత్‌కుమార్ మిశ్రా

## కె.సి.రోడ్డు విస్తరణకు ఎమ్మెల్యే భరత్‌రెడ్డిచే పరిశీలన

బళ్లారి, మే31, ప్రభాతవార్త; నగరంలోని సంఘం సర్కిల్ నుంచి కె.సి.రోడ్డులోని రాఘవేంద్ర టాకీస్ వరకు రోడ్డు విస్తరణకు ప్రతిపాదన సిద్ధం చేయాలని మహానగరపాలికె కమిషనర్ ఖలీల్‌సాబ్‌కు స్థానిక ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి సూచించారు. సంఘం సర్కిల్ నుంచి హజరత్ జానీ మగ్దుమ్ దర్గా ముందు భాగం పరిశీలన జరిపిన ఆయన, వాహనాల రాకపోకలకు పూర్తి ఇబ్బందికరంగా ఉండడంతో సదరు రోడ్డును విస్తరించే కార్యా న్ని చేపట్టిన నేపథ్యంలో ఎమ్మెల్యే నారాయణరావు పార్కు, కాట ేగుడ్డం, సంఘం సర్కిల్ రోడ్డును అధికారులతో కలిసి పరిశీలించారు. స్థానిక రాయల సర్కిల్ విస్తరణ పనులు ఇప్పటికే చేపట్టగా సదరు ప్రాంతాన్ని పరిశీలించి పనుల ప్రగతి వివరాలు అధికారుల్ని అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన విస్తరణ పనులు పూర్తి చేసి డబల్ రోడ్డును నిర్మించాలని కాంట్రాక్టర్‌లకు సూచించారు. ఈ సందర్భంలో పాలికె సభ్యులు నూర్ మహ్మద్, ఎం.ప్రభంజన్‌కుమార్, రామాంజనేయ, మించు శ్రీనివాసులు, శీన, పాలికె అధికారులు పాల్గొన్నారు.


నగరంలోని కె.సి.రోడ్డు అభివృద్ధి నేపథ్యంలో పరిశీలన జరుపుతున్న ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి

# కర్ణాటక వార్తలు

## వాల్మీకి కార్పొరేషన్ నిధుల మళ్లింపు కేసులో కర్ణాటక సర్కారు తొలి వికెట్ పతనం కానుంది : ఆర్.అశోక్

శివమొగ్గ, మే31, ప్రభాతవార్త ప్రతినిధి : బెంగళూరులోని ఎస్టీ కార్పొరేషన్‌కు చెందిన 187కోట్ల రూపాయల నిధులను అక్రమంగా మళ్లించిన ఉదంతంలో సిద్ద రామయ్య సర్కారులోని ఒక మంత్రి త్వరలో రాజీనామా చేస్తారని సిద్దుసర్కారు తొలి వికెట్ పతనం కానుందని విధానసభ ప్రతిపక్ష నాయకుడు ఆర్.అశోక్ జోస్యం చెప్పారు. ఆయన శుక్రవారం శివమొగ్గలో ఆత్మహత్య చేసుకున్న ఎస్టీ కార్పొరేషన్ అధికారి నివాసంకు భేటీచేసి చంద్రశేఖర్ కుటుంబ సభ్యులకు సాం త్వన పలికారు. ఆ తరువాత మీడియాతో మాట్లాడుతూ వాల్మీకి కార్పొరేషన్ నుంచి అక్రమంగా నిధులు మళ్లించేందుకు ఎస్టీశాఖ మంత్రి బి.నాగేంద్ర కారణ మని ఆరోపించారు. సదరు మంత్రినుంచి వెంటనే రాజీనామా తీసుకుని అతడిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

## వాల్మీకి ఎస్టీ కార్పొరేషన్ అక్రమాల గురించి ఎస్ఐటి ని నియమించిన కర్ణాటక ప్రభుత్వం :

బెంగళూరు, మే31, ప్రభాతవార్త ప్రతినిధి : బెంగళూరులోని వాల్మీకి ఎస్టీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నుంచి అక్రమ నిధుల మళ్లింపు, అధికారి ఆత్మహత్య, నిధుల దుర్వినియోగం గురించి దాఖలైన కేసులను దర్యాప్తు చేసేందుకు కర్ణాటక ప్రభుత్వం శుక్రవారం నలుగురు ఉన్నతాధికారులతో స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం ను నియమించింది. ఈమేరకు ముఖ్యమంత్రి సిద్దరామయ్య కొత్త టీం ను నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఎస్ఐటి టీంకు సీనియర్ ఐపీఎస్ అధికారి మనీష్ ఖర్బీకర్ ముఖ్య అధికారిగా వ్యవహరిస్తారు. ఈయనకు సహకారం అందించేందుకు మరో ఇరువురు ఐపీఎస్ అధికారులను ఒక సిఐను సభ్యులుగా నియమించారు. ఐపిఎస్ అధికారులు శివప్రకాష్‌దేవరాజు, హరిరామ్ శంకర్, సిఐడి ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర హెగడె లను నియమించారు. వాల్మీకి ఎస్టీ కార్పొరేషన్ నుంచి అక్రమంగా 187 కోట్ల రూపాయలు వివిధ బ్యాంకు ఖాతాలకు మళ్లించారన్న ఆరోపణలు వెల్లువె త్తడంతో సర్కారు సిట్ దర్యాప్తునకు ఆదేశించింది.

## వాల్మీకి ఎస్టీ కార్పొరేషన్ నిధుల మళ్లింపు : మంత్రి నాగేంద్ర ను అరెస్టు చేయాలని బిజెపి డిమాండ్ :


బెంగళూరు బిజెపి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతున్న మాజీ డిసిఎం డాక్టర్ సిఎన్.అశ్వత్‌నారాయణ.

బెంగళూరు, మే31, ప్రభాతవార్త ప్రతినిధి : కర్ణాటక వాల్మీకి ఎస్టీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నుంచి 187కోట్ల రూపాయలను వేరే ఖాతాలకు మళ్లించి అక్రమాలకు పాల్ప డిన కేసులో మంత్రి నాగేంద్రను వెంటనే అరెస్టు చేసి డబ్బు రిక వరి చేయాలని బిజెపి డిమాండ్ చేసిం ది. ఈమేరకు శుక్రవారం మల్లే శ్వర ంలోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాజీ ఉప ముఖ్య మంత్రి డాక్టర్ సిఎన్ అశ్వత్‌నారాయణ మాట్లాడారు. మంత్రి ఆదేశాలతోనే ఎస్టీ కార్పొరేషన్ అధికారులు సంస్థకు చెందిన 187కోట్ల రూపా యలను వివిధ బినామీ బ్యాంకు ఖాతాలకు మళ్లించారని ఆరోపించారు. జరిగిన దానికి నైతిక బాధ్యత వహిస్తూ సిఎం సిద్దరామయ్య కూడా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈకేసును వెంటనే సిబిఐకు అప్పగించాలని వసంతనగర్ యూనియన్ బ్యాంక్ అధికారులు డిమాండ్ చేశారు. సర్కారు వెంటనే ఎలాంటి జాప్యం చేయ కుండా ఎస్టీ కార్పొరేషన్ నిధుల మళ్లింపు కేసును సిబిఐ దర్యాప్తునకు అప్పగిం చాలని కోరారు. సిద్దరామయ్య సర్కారులో సర్కారీ ఖజానాకు ఎలాంటి రక్షణ లేకుండా పోయిందని ఆరోపించారు. అధికారులు అందినమే రకు నిధులు స్వాహా చేస్తూ కొంత వాటాగా మంత్రులకు పంపుతున్నారని ఆరోపించారు. ఏడాది పాలనలోనే సిద్దరామయ్యకు అధికారులపైన పట్టు కోల్పోయారని విమర్శించారు.

## కర్ణాటకలో ఆనందోత్సాల మధ్య మళ్లీ బడికి కార్యక్రమం

ఉత్తరకన్నడ, మే 31, ప్రభాతవార్త ప్రతినిధి : కర్ణాటకలో శుక్రవారం అన్ని జిల్లాల్లో విద్యార్థులకు మళ్లీ బడి ప్రారంభం అయ్యింది. వివిధ జిల్లాల్లో ఉపాధ్యాయులు తమ పరిధిలోని స్కూళ్లను అలంకరించి కొత్త విద్యా సంవత్సర ంలోనికి అడుగెపెట్టే విద్యార్థులకు స్వాగతం పలుకుతున్నారు. ఉత్తర కన్నడ జిల్లా అంకోలా తాలూకాలోని అరసనహళ్లి గ్రామంలో ఇవాళ ఉదయం అక్కడి గ్రామస్తులు తమ పిల్లలను మళ్లీ బడికి తీసుకువి వెళ్లేందుకు ప్రభ బండ్లు కట్టి బండ్లకు రంగురంగుల కాగితాలతో అలంకరించి ఎద్దుల బండ్ల ఊరేగింపుతో పాళశాలలకు పిల్లలను తీసుకువెళ్లారు. దీంతో సదరు గ్రామంలో మళ్లీ బడి కార్యక్రమం ఒక పండుగ లాగా నిర్వహించారు. కోస్తా కర్ణాటక జిల్లాల్లో చదువుకునేందుకు విద్యార్థులు బడులకు వెళ్లేందుకు పోటీ పడే సంప్రదాయం ఉంది. అయితేవ వీటికి భిన్నంగా సదరు గ్రామస్తులు తమ పిల్లలను ప్రభ బండ్లతో స్కూలు తీసుకువెళ్లటం విశేషంగా చెప్పుకోవాలి .

## బాగలకోట జిల్లాలో ఇంటిపైకప్పు కూలిపోయి ఇరువురు మృతి :

బాగలకోట, మే31, ప్రభాతవార్త ప్రతినిధి : బాగలకోట జిల్లాలో ఇటీవల కురిసిన భారీవర్షాలకు పలుచోట్ల మట్టి ఇళ్లు నానిపోయి కూలిపోతున్నాయి. తాజాగా బాగలకోట జిల్లా ఇళకల్ తాలూకా కందగల్లు గ్రామంలో ఒక వృద్ధురాలు తన మనుమడు మనవరాలితో ఇంట్లో ఉండగా శుక్రవారం తెల్లవారుజామున ఒక్కసారిగా పెద్దశబ్దంతో ఇంటి పైకప్పుకూలిపోయింది. తరువాత కొద్ది సేపటికే ఇంటి గోడలు కూలిపోయాయి. ఈ ప్రమాదంలో గీతా (13) రుద్రప్ప(11) అనే చిన్నారులు పైకప్పు శిధిలాల చిక్కుకుని మృతి చెందారు. వృద్ధురాలు మాత్రం ఎలాగోలా క్షేమంగా బయటపడింది. స్థానికులు వచ్చి మట్టిపెళ్లల కింద చిక్కుకుని పోయిన చిన్నారుల మృత దేహాలను బయటకు తీశారు. ఈమేరకు ఇళకల్ స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది.

## హాసన్ జిల్లాలో చెరువులో మునిగి ముగ్గురు బాలికలు మృతి :

హాసన్, మే31, ప్రభాతవార్త ప్రతినిధి :హాసన్ జిల్లా బేలూరు పట్టణం సమీపంలోని నరసీపుర బోవీ కాలనీలో శుక్రవారం మధ్యాహ్నం చెరువు వద్ద ఆటలాడుకునేందుకు వెళ్లిన ముగ్గురు చిన్నారులు చెరువులో మునిగి మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు బోవీ కాలనీకు చెందిన నిత్య(13) దీక్షా(11) కుమారి(10) బాలికలు అక్కడి సమీపంలోని చెరువులో పెరిగిన తామ రపూలు కోసేందుకు నీటిలోనికి దిగి బురదలో జారిపోయి మునిగిపోయారు. ఈప్రమా దంలో ముగ్గురు చిన్నారులు చెరువులో మునిగి చనిపోయారు. చిన్నారుల కోసం వారి కుటంబీకులు వెతుకులాట చేయగా చెరువు వద్ద బాలికల చెప్పులు కనిపిం చాయి. స్థానికుల సాయంతో చెరువులో గాలించగా బురదలో చిక్కుకుని పోయిన చిన్నారుల మృత దేహాలు లభించాయి. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## బెంగళూరు దక్షిణ నియోజకవర్గం గ్రాడ్యుయేట్ ఎంఎల్సీగా రామోజీగౌడను గెలిపించాలి : డికె.శివకుమార్

కనకపుర (రామనగరజిల్లా), మే31, ప్రభాతవార్త ప్రతినిధి : జూన్3న జరిగే కర్ణాటక విధానపరి షత్ ఆరు ఎంఎల్సీల ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థులను గెలిపిం చేందుకు నాయకులందరూ పనిచే యాలని కెపిసిసి అధ్యక్షుడు డికె. శివకుమార్ కోరారు. ఆయన శుక్ర వారం రామనగర జిల్లాలోని కనక పుర టౌన్ తన నివాసం వద్ద జరిగిన బెంగ ళూరు గ్రామీణజిల్లా నాయకుల సభలో మాట్లాడారు. విధానపరిషత్‌లో కాంగ్రెస్ సభ్యుల బలం పెంచేందుకు విధాన పరి షత్ ఎన్నికల్లో గెలవాల్సిన అవసరం ఉందని చెప్పారు. విధానసభలో పాసు చేసిన బిల్లులు చట్టం కావాలంటే విధాన పరిషత్‌లోను కాంగ్రెస్ పార్టీ సభ్యులు వాటిని పాసు చేయాలి. పరిషత్‌లో మనకు ఇపుడు 28మంది సభ్యుల బలం ఉంది. 75 సభ్యుల బలం ఉన్న కర్ణాటక విధాన పరిషత్‌లో కాంగ్రెస్ పార్టీ కనీసం 40సీట్లను గెలుచుకుంటే ఈ అయిదు సంవ త్సరాలు మనం చేసే శాసనాలకు మద్దతు లభిస్తుందని చెప్పారు. ఈసారి జరిగే ఆరు సభ్యుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కనీ సం నాలుగింటిని గెలవాల్సి ఉంటు ందని చెప్పారు. బెంగళూరు దక్షిణ పట్టభద్రుల నిఏయోజకవర్గం ఎన్నికల్లో రామోజీగౌడను గెలిపించాలి. కర్ణాటకలో సర్కారీ పోలీ సుస్టేషన్లకు రక్షణ కరువైందని బిజెపి నాయకులు చేసిన ఆరోపణలను ఉపముఖ్యమంత్రి తిప్పికొట్టారు. మేము బిజెపి వారిలాగా పోలీసుస్టేషన్ల అధికారులకు కాషాయవస్త్రాలు తొడిగించి ఊడిగం చేయించుకోలేదని తిప్పికొ ట్టారు. వివిధ చోట్ల శాంతి భద్రతలకు విఘా తం కలిగించే శక్తులను కర్ణాటక పోలీసులు సమర్థ మంతంగా అదుపుచేసిందని గుర్తుచేశారు. పోలీసు స్టేషన్లను పార్టీ ఆఫీసుల్లాగా వాడే ఆలోచన ఏదీ కాంగ్రెస్ సర్కారుకు లేదని చెప్పారు. అక్రమాలకు పాల్పడినవారు ఎంతటివారైన కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పా రు. ప్రజ్వల్ రేవణ్ణ కేసుల గురించి వ్యాఖ్యా నించబోనని అన్నారు. ఎస్ఐటి అధికారుల పనిలో సర్కారు జోక్యం చేసుకోదని స్పష్టీకరించారు.


కనకపుర నివాసంలో కాంగ్రెస్ నాయకుల సభలో మాట్లాడుతున్న కెపిసిసి అధ్యక్షుడు డికె.శివకుమార్.

## బళ్లారిజిల్లా హగరిబొమ్మనహళ్లిలో మళ్లీబడి కార్యక్రమం : సర్కారు బడిలో చేర్చేందుకు బారులు తీరిన పేరెంట్స్

హగరిబొమ్మనహళ్లి (బళ్లారిజిల్లా), మే31, ప్రభాతవార్త ప్రతినిధి : బళ్లారి జిల్లాల్లో మళ్లీ బడికి కార్యక్రమం విజయ వం తంగా కొనసాగు తోంది. జిల్లా లోని హగరిబొమ్మనహళ్లి తాలూ కా కేంద్రంలోని సర్కారీ మోడల్ అప్పర్‌ప్రైమరి పాఠశా లలో తమ పిల్లలను చేర్చేందుకు విద్యార్థుల తల్లితండ్రులు స్కూలు వద్ద శుక్ర వారం ఉదయం నుంచి బారులు తీరి నిలబడ్డారు. ఈ పాఠశాలలో విద్యా ర్థులకు ఉపాధ్యాయులు చక్కగా పాఠాలు బోధిస్తుం డటం తో అనేకమంది ఇక్కడ తమ పిల్లలను చేర్చేందుకు ముందుకు వచ్చారు. ఇవాళ ఒక్కరోజే వివిధ తరగతులకు 48మంది విద్యార్థులను చేర్చుకున్నారు. ఈ పాఠశాలలో కన్నడ ఆంగ్ల మీడియంలో పాఠాలు బోధించే వీలు ఉండటంతో పిల్లల తల్లితండ్రులు ఇక్కడ తమవారిని చేర్చేందుకు ముందుకు వస్తున్నారు. ఈవిద్యా సంవత్సరం నుంచి ఎల్‌కెజి యుకెజి ఆంగ్ల తరగతులు కూడా బోధన ప్రారంభం కావటంతో తల్లితండ్రులు సర్కారీ పాఠశాలకు తరలివచ్చారు. ఇవాళ ఆంగ్ల మాధ్యమంలో చదువుకునేందుకు 22మంది బాలలను చేర్చుకున్నట్లు హెడ్‌మాస్టర్ గౌడర వీరన గౌడ చెప్పారు. స్కూలు ప్రారంభం నాడే విద్యాశాఖ అధికారులు ప్రభాకర్, ఆర్‌పి. నరేంద్ర కుమార్, రియాజ్ పాల్గొని విద్యార్థుల తల్లితండ్రులను ప్రోత్సహించారు.


బళ్లారిజిల్లా హగరిబొమ్మనహళ్లి అప్పర్‌ప్రైమరీ శాలలో విద్యార్థులను చేర్చేందుకు బారులు తీరిన పేరెంట్స్

## బిల్లులు పాసు చేసేందుకు లంచాలు అడిగిన అధికారులు : కంట్రాక్టర్ ఆత్మహత్య

దావణగెరె, మే31, ప్రభాతవార్త ప్రతినిధి : దావణగెరె జిల్లా సంతెబెన్నూరు గ్రామంలో ఒక రోడ్డు కంట్రాక్టర్ తాను చేసిన పనులకు బిల్లుల కోసం అధికారుల చుట్టూ తిరిగి అధికారులు అడిగిన లంచాలు ఇచ్చుకోలేక విసిగివేసారి ఆత్మహత్య చేసుకున్న ఉదంతం ఇది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు సంతెబెన్నూరుకు చెందిన రోడ్డు కంట్రాక్టర్ పిఎస్.గౌడర్ తాను పూర్తిచేసిన రోడ్డు పనుల బిల్లుల మంజూరు కోసం పలు సార్లు కర్ణాటక రోడ్డు నిర్మాణ కార్పొరేషన్ అధికారులను కలిశాడు. దావణగెరెలోని కెఆర్‌ఐడిఎల్ అధికారులు సదరు కంట్రాక్టర్లు బిల్లులు మంజూరు చేయాలంటే 5లక్షల రూపాయల లంచాన్ని డిమాండ్ చేశారు. తనకు సుమారు 83లక్షల రూపాయలబిల్లులు రావాల్సి ఉంటే అధికారులు సతాయిస్తున్నారని ఆవేదన చెంది శుక్రవారం తన ఇంట్లో పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సమాచారం తెలు సుకున్న పోలీసులు సదరు కంట్రాక్టర్ భార్య నుంచి స్టేట్‌మెంట్ తీసుకుని కెఆర్ఐడిఎల్ అధికారుల కోసం గాలించారు. ఈమేరకు కేసు నమోదు చేసుకున్నారు.

**CHANGE OF NAME**
I, **PATAN SHAIKSHAVALI** (old name), S/o Late P JAFFER KHAN, Resident of D.No 3-65, Riksha Colony, Rajiv Colony, ANATAHAPURAMU (M) ANANTHAPURAMU DISTRICT, I have Changed my name from PATAN SHAIKSHAVALI (old name) to **PATHAN SHAIKSHAVALI** (new name) hence forth I am being Called as **PATHAN SHAIKSHAVALI** For All purposes

**పేరు మార్పు**
శశికుమార్, శశికుమార్ లక్కిరెడ్డి S/o రామిరెడ్డి, W/o రాధమ్మ, గంగిరెడ్డిపల్లి గ్రామం, శికిరేవుల పల్లి పంచాయితి, అమడగూరు మండలం, శ్రీ సత్యసాయి జిల్లా, ఆంధ్రప్రదేశ్

## మహిళ కిడ్నాప్‌కేసులో ప్రజ్వల్ రేవణ్ణ అరెస్టు : ఆరురోజుల ఎస్ఐటి కస్టడికి కోర్టు ఆదేశాలు :

బెంగళూరు, మే31, ప్రభాతవార్త ప్రతినిధి : కెఆర్‌నగర్ మహిళ కిడ్నాప్‌కేసు హొళెనరసీపుర ఇంట్లో వంటమనిషి రేప్‌కేసుకు సంబంధించి సిట్ అధికారులు అరెస్టు చేసిన హాసన్ ఎంపి ప్రజ్వల్ రేవణ్ణకు జూన్ 6వరకు సిట్ కస్టడికి అప్పగిస్తూ బెంగళూరు ప్రజా ప్రతినిధుల కేసుల స్పెషల్‌కోర్టు శుక్రవారం తీ ర్పు ఇచ్చింది. ఈమేరకు నగరంలోని 42 అదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కో ర్టులో జరిగిన విచారణలో న్యాయమూర్తి కెఎన్.శివకుమార్ తీర్పు ఇచ్చా రు. అశ్లీల విడియోలను చిత్రీకరించి అమాయక మహిళలపై లైంగిక దౌర్జన్యాలు జరిపిన ప్రజ్వల్ రేవణ్ణ 35రోజుల తరువాత బెంగళూరుకు రాగా గత రాత్రి సిట్ అధికారులు దేవనహళ్లి అంతర్జాతీయ విమానాశ్రయంలో అరెస్టు చేశారు. అతడిని ఈ ఉదయం బెంగళూరు ప్రజాప్రతినిధుల కోర్టుకు హాజరు పరచగా సర్కారు ప్రత్యేక న్యాయవాది అశోక్ నాయక్ సదరు నిందితుడిని మరింత విచారణ కోసం రెండువారాల పాటు ఎస్ఐటికు అప్పగించాలని కోరగా న్యాయమూర్తి ఆరురోజుల పాటు వచ్చే జూన్ 6వ తేదీ వదరకు సిట్ కస్టడికి అప్పగిస్తూ ఆదేశించారు. దీంతో ప్రజ్వల్ రేవణ్ణను అధికృతంగా ప్రత్యేక దర్యాప్తు బృందం అధికారులు అరెస్టు చేసినట్లయ్యింది. అశ్లీల విడియోల కేసులో దేశం నుంచి పరారైన నాటి నుంచి ప్రజ్వల్‌ను ఎప్పుడెప్పుడు అరెస్టు చేస్తామా అని ఎదురు చూసిన సిట్ అధికారులు ఎట్టకేలకు అతడిని అరెస్టు చేశారు. కాగా వచ్చే జూన్ 4న లోక్‌సభ ఎన్నికల ఫలితాలు ప్రకటిస్తారు. ఇతడు హాసన్ జిల్లా నుంచి జెడిఎస్ టిక్కెట్టు పైన పోటీచేశాడు. అయితే ఇతడి నిర్వాహకం వలన జెడిఎస్ పార్టీకు తలవంపులు కలిగాయని పార్టీ నాయకత్వం ఇతడిని జెడిఎస్ నుంచి సస్పెండ్ చేసింది. ఒకవేళ ఇతడు గెలిచినా కూడా ఏ పార్టీకు చెందిన వ్యక్తి అనేది తేలాల్సి ఉంది. ప్రజ్వల్‌ను అరెస్టు చేయాలంటూ గురువారం హాసన్‌లో 15వేల మంది మహిళలు పెద్దఎత్తున నిరసన ప్రదర్శన ఆందోళన నిర్వహించారు. బాధిత మహిళలకు సర్కారు రక్షణ కల్పించాలని కోరారు.

